

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రులు కెటిఆర్, తలసాని





హైదరాబాద్ వార్త

# ఘోర అగ్నిప్రమాదం

## తొమ్మిది మంది సజీవ దహనం

నాంపల్లిలోని అపార్టుమెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో

కారు రిపేర్ చేస్తుండగా చెలరేగిన మంటలు

కెమికల్ డ్రమ్ముల కారణంగా పైఅంతస్తులకు మంటలు

మీర్‌పేట్, పాతబస్తీలోనూ అగ్నిప్రమాదాలు.. భారీ ఆస్తి నష్టం



ప్రమాదానికి గురైన అపార్టుమెంటు



సంఘటనా స్థలంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ నవంబరు 13 ప్రభాతవార్త : పండగ పూట అగ్ని ప్రమాదం తీవ్ర విషాదం నెలకొంది. కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. కొన్ని చోట్ల భారీ ఆస్తి నష్టం జరిగింది. నగరంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాంపల్లిలోని బజార్‌ఘట్‌లోని హిమాలయ హోటల్ ఎదురుగా ఉన్న ఓ నాలుగు అంతస్తుల అపార్టుమెంట్‌లో మంటలు చెలరేగి నాలుగు అంతస్తులకు మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దట్టమైన పొగ తీవ్రతతో ఊపిరాడక 9మంది మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఘటనా స్థలికి నాలుగు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉండటంతో కారు రిపేర్ చేస్తుండగా మంటలు వచ్చాయి. అదే సమయంలో అక్కడ డీజిల్, కెమికల్ డ్రమ్ములు ఉండటం..వాటికి మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. దీంతో పక్కనే అపార్టుమెంట్లలో ఉంటున్నవారు భయాందోళనకు గురయ్యారు. గ్యారేజీలో ఉన్న మిగతా కెమికల్ డబ్బాలను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ప్రమాదంలో గ్యారేజ్‌లో ఉన్న పలు వాహనాలు అగ్నికి అహుతయ్యాయి. ఘటనాస్థలంలో జిహెచ్‌ఎంసి, ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. నిచ్చెనల సహాయంతో భనవంలోని మహిళలు, చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ భవనంలో మొత్తం 60 మంది నివసిస్తున్నట్లు సమాచారం. ఈ అగ్నిప్రమాదంలో 21 మంది అస్వస్థతకు గురైనట్లు పోలీసులు తెలిపారు. వారిలో 8 మంది అపస్మారస్థితిలో ఉన్నారని, వారందరినీ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**అమీర్‌పేట, పాతబస్తీలోనూ అగ్నిప్రమాదాలు...** దీపావళి పండుగ కొందరికి బాధ కలిగించింది. అగ్నిప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగింది. అమీర్‌పేట, పాతబస్తీలో సోమవారం ఉదయం రెండు వేర్వేరు అగ్నిప్రమాదాలు సంభవించాయి. అమీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మధురానగర్‌లోని ఓ ఫర్నీచర్ గోదాంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో గోదాంలో ఉంచిన లక్షల విలువైన ఫర్నీచర్ దగ్ధమైంది. పాతబస్తీలో తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. పురానీ బస్తీలోని శాలిబండ ప్రాంతంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లో మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో దుకాణంలో ఉంచిన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్నీచర్ దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిప్రమాదక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బలాజీ హిల్స్ లో అగ్నిప్రమాదం జరిగింది. దీపావళి సందర్భంగా పుస్తకాల షాపులో పూజలు చేసిన యజమాని దీపాలు వెలిగించి దుకాణం మూసేసి వెళ్లారు. దీపం దగ్గర ఉన్న పుస్తకాలకు మంటలు అంటుకున్నాయి. మంటలు చెలరేగడంతో బుక్‌స్టోర్‌తో పాటు పక్కనే ఉన్న టైలర్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. సమాచారం. అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలతేదని పోలీసులు తెలిపారు.

పూర్తి వివరాలు మెయిన్ పేజీలో..

## గుర్రెపు డెక్కల తొలగింపు



నాచారం హెచ్‌ఎంటీనగర్‌లో గుర్రపు డెక్కల పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, నవంబర్ 13 ప్రభాతవార్త: నాచారం డివిజన్ హెచ్‌ఎంటీ నగర్‌లో గల పెద్ద చెరువులో పేరుకు పోయిన గుర్రెపు డెక్కలను కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తొలగింపు పనులను సోమవారం చేపట్టారు. దోమలు విజృంబిస్తున్న తరుణంలో జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ సిబ్బందితో సహకారంతో హెచ్‌ఎంటీ పెద్ద చెరువులో ఎఫ్‌టీసీ యంత్రం సహాయంతో వారం రోజుల పాటు గుర్రెపు డెక్కలను తొలపింప జేస్తామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ముత్యం రెడ్డి, హెచ్‌ఎంటీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.






### దీపావళికి అధికంగా పేలిన టపాసులు

శృతిమించిన శబ్ధ, వాయు కాలుష్యం

గతేడాదితో పోలిస్తే పెరిగిన కాలుష్యం

అన్ని ప్రాంతాల్లోనూ పరిమితికి మించిన 'ధ్వని'

హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త : నగరంలో ఈసారి దీపావళికి టపాసుల మోత మోగింది. బాణసంచా వినియోగం గతేడాది కంటే అధికమైంది. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు పలు ప్రాంతాల్లో చిన్నారులు, యువత, పెద్దలు అన్నతేడాలేకుండా అన్నివర్గాలవారు ఆకాశంలో రంగురంగుల హరివిల్లును ఏర్పరిచే మతాబులుకాల్చారు. వీటితో పాటు అధిక శబ్ధాలు వెలువడే టపాసులు పేల్చడంతో పలు ప్రాంతాల్లో 90 నుంచి 100 డెసిబుల్స్ పైగా శబ్ధ కాలుష్యం నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి ప్రాథమిక ఆధ్యయనం తేలిపింది. నగర వ్యాప్తంగా వివిధ రకాల మతాబుల పేలుళ్లతో సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ తదితర కాలుష్య కారకాల మోతాదు కూడా పెరిగినట్లు స్పష్టమైంది. రెసిడెన్షియల్, ఇండస్ట్రియల్, కమర్షియల్..ఇలా అన్ని ప్రాంతాల్లోనూ పరిమితికి మంచి ధ్వని కాలుష్యం నమోదు కాగా, గాలిలో కాలుష్య ఉద్గారాల పరిమితి పెరిగింది. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) అధికార వర్గాలు దీపావళికి సంబంధించిన ప్రాథమిక సమాచారం వెల్లడించారు. నివాస ప్రాంతాల్లో గతేడాది ధ్వని కాలుష్యం సరాసరి (ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 74 డెసిబెల్స్ నమోదైతే..ఈసారి అది 100 డెసిబెల్స్‌కు పెరిగింది. నిబంధనల మేరకు రెసిడెన్షియల్ ప్రాంతాల్లో 65 డెసిబెల్స్‌కు మించరాదు. వాణిజ్య ప్రాంతాల్లో గతేడాది 81 డెసిబెల్స్ నమోదైతే.. ఈసారి 92 డెసిబెల్స్‌కు పెరిగింది. వాస్తవానికి ఈ ప్రాంతాల్లో 65 డెసిబెల్స్‌కు మించరాదు. ఇక పారిశ్రామిక ప్రాంతాల్లో రాత్రి 10 గంటల తర్వాత టపాసుల మోతమోగిందని పిసిబి వర్గాలు పేర్కొంటున్నాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 64 డెసిబెల్స్ ఉంటే.. ఆ తర్వాత రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు 91 డెసిబెల్స్‌కు పెరిగింది.

సల్ఫర్ డై ఆక్సైడ్ క్యూబిక్ మీటరు గాలిలో 80 మైక్రోగ్రాములు మించరాదు. టఫాసులు అత్యధికంగా కాల్చినప్పుడు క్యూబిక్ మీటరు గాలిలో సల్ఫర్ డై ఆక్సైడ్ 450-500 మైక్రోగ్రాము లకు చేరుకుంటుంది. దీంతో ఊపిరితిత్తులకు హాని కలుగుతుంది. బ్రాంకైటిస్ తీవ్రమైన దగ్గు తప్పదు. ఇక నైట్రోజన్ ఆక్సైడ్ పరిమితి క్యూబిక్ మీటరు గాలికి 80 మైక్రోగ్రాములు మించరాదు. టపాసులు అత్యధికంగా కాల్చినప్పుడు దీని మోతాదు క్యూబిక్ మీటరు గాలిలో 450-500 మైక్రో గ్రాముల వరకు పెరుగుతుంది. దీంతో కళ్లు ముక్కు మండుతాయి. శ్వాసకోశాలకు తీవ్ర చికాకు కలుగుతుంది. శ్వాసకోశ, బ్రాంకైటీస్, చికాకును కలిగించే సల్ఫర్ డయాక్సైడ్, కళ్లు, ముక్కు మండేలా చేసే ఆక్సైడ్స్ ఆఫ్ నైట్రోజన్ సాధారణ రోజుల్లో కంటే దాదాపు రెట్టింపు స్థాయిలో నమోదైందని పిసిబి వర్గాలు పేర్కొంటు న్నాయి.

ఓవైపు కాలుష్యం పెరగ్గా..మరో వైపు టపాసుల విక్రయాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాలుష్యం తీవ్ర స్థాయిలో నమోదు కావడానికి కారణం గాలిలో తేమ శాతం ఎక్కువా ఉండడ మేనని తెలుస్తోంది. గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పుడు టపాసుల నుంచి వెలువడే కాలుష్య ఉద్గారాలు త్వరలో గాలిలో కలసి పోయే ఆస్కారం ఉండదు. దీంతో ఆయా ప్రాంతాల్లో చుట్టుముట్టడంతో కాలుష్యం ఎక్కువగా నమోదైందని పేర్కొంటున్నారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌ను పరిశీలిస్తే అత్యధికంగా సనత్‌నగర్‌లో 361, బొల్లారంలో 300 నమోదైంది. ఈ మేర స్థాయి ఆరోగ్యానికి హానికరమని వైద్యులు కూడా పేర్కొంటున్నారు.

## భాగ్యలక్ష్మీ మందిరంలో వైభవంగా దీపావళి మహోత్సవాలు

**అమ్మవారిని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు.. భక్తులకు భాగ్యలక్ష్మీ అమ్మవారి ఖజానా పంపిణీ**





చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : దీపావళీ సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో లక్షలాది మంది భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు తరలి రావటంతో చార్మినార్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. రెండు రోజులు పాటు జరిగి దీపావళీ మహోత్సవాలలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు డాక్టర్. జి. లక్ష్మణ్, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సురేందర్‌రెడ్డి పాల్గొని చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు లక్షలాది మంది భక్తులు అమ్మవారిని సందర్శించారు. భాగ్యలక్ష్మీ మందిరం తరుపున అమ్మవారి ఖజానా పేరుతో భక్తులకు నాణెంలు పంపిణీ చేశారు. చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దీపాలు వెలిగిస్తుండగా.. చీరకు నిప్పంటుకొని భార్యాభర్తలు మృతి



ప్రమాదంలో చనిపోయిన భార్యా భర్తలు రాఘవరావు, రాఘవమ్మ (పాతచిత్రం)

మల్కాజిగిరి, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, మల్కాజిగిరి ప్రేమ్ విజయనగర్ కాలనీ వెంకటేశ్వర అపార్ట్మెంట్లో రైల్వే రిటైర్డ్ ఉద్యోగి రాఘవరావు (82) అతని సతీమణి రాఘవమ్మ (79) నివాసం ఉంటున్నారు. ఆదివారం ఆదివారం దీపావళి దీపావళి పండుగ కావడంతో ఏడు గంటల సమయంలో సుమారు 7 గంటల సమయంలో సమయంలో దీపాలు వెలిగిస్తున్న సమయంలో చీర అంటుకుని కాలిన గాయాలతో భర్త వద్దకు వెళ్లడంతో రాఘవరావుకు మంటలు అంటుకొని తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రాఘవమ్మకు తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్‌కు తరలించగా 80 శాతం కాలిపోవడంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజేంద్రనగర్‌లో ఏడు నామినేషన్లు తిరస్కరణ

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 33.మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, ఇందులో 26.నామినేషన్లు నిబంధనలకు లోబడి ఉన్నాయని, నిబందనల ప్రకారం లేని 7.నామినేషన్లను తిర్కరించడం జరిగిందని ఆర్.ఓ మల్లయ్య వివరించారు. స్క్రూటీన్లో ఎన్నికల అధికారులమంతా కలిసి ప్రతీ నామినేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఈ నెల 15.వ,తేదీన నామినేషన్ల ఉప సంహరణ ఉంటుందని, ఉప సంహరణ తరువాత సాయంత్రం 5.గంటలకు ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల ఫైనల్ లిస్టును విడుదల చేస్తామని ఆర్.ఓ మల్లయ్య స్పష్టం చేశారు.

## పోలింగ్ స్టేషన్లు పరిశీలన



రాజేంద్రనగర్ అసెంబ్లీలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న ఎన్నికల జెనరల్ అబ్జర్వర్ శిల్పాగుప్త

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పలు పోలింగ్ స్టేషన్లను అసెంబ్లీ జెనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారిణి శిల్పాగుప్త పరిశీలించారు. బుద్వేల్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎవిఎం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ భూత్‌లను సందర్శించి, ఏర్పాట్ల ను పరిశీలించారు. ఓటర్లు, ఎన్నికల సిబ్బంది కోసం ప్రతీ బూత్‌లో మంచినీరు, మరుగుదొడ్లు, కుర్చీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఓ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీటిడి అభివృద్ధికి కృషి చేస్తా : రాము

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త: భక్తులకు టీటిడికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆలయ అభివృద్ధికి తన సేవలు ఎల్లప్పుడు అందిస్తామని టీటిడి బోర్డు ఎల్‌సీ మెంబర్ మడిపడిగే రాము తెలిపారు. తుకారాంగేట్, ఈస్ట్ మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న లార్వెన్స్ గ్రూప్ అధి నేత రాముకు టీటిడి బోర్డు ఎల్‌సీ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కోట్లు సంపాధించడం కంటే కోట్ల మందికి సేవ చేస్తే ప్రశాంతంగా, సంతోషంగా ఉంటుందన్నారు.




## సిఎం కెసిఆర్ పథకాలు, అభివృద్ధి దేశంలోనే ఆదర్శం

**మంత్రులు కెటిఆర్, తలసాని**



సికింద్రాబాద్ మహబూబ్ కళాశాలలో సనత్ నగర్ అసెంబ్లీ బూత్ లెవల్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు కేటిఆర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,పార్లమెంట్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షే మ పథకాలు, అభివృద్ధి దేశంలో ఆదర్శంగా నిలిచాయని, కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు మొట్ట మొదటి సారిగా సనత్ నగర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్), సనత్ నగర్ బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు పేర్కొన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లోని మహబూబ్ కళాశాల ఎస్.వి.ఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ముందుగా మంత్రి కేటిఆర్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఓటర్ నమోదు యాప్‌ను, పోలింగ్ స్లిప్పుల పంపిణీ, నూతన టెక్నాలోజీతో ఉపయోగించిన అభ్యర్థి గుర్తు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బిఆర్‌ఎస్ సీనియర్ నేత పి.ఎల్.శ్రీనివాస్, కార్పొరేటర్లు కె.హేమలత, లక్ష్మిబాల్ రెడ్డి, మహేశ్వరీ, మాజీ కార్పొరే టర్లు ఆకులరూప హరిక్రిష్ణ, అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి, ఉప్పల తరుణి, కిరణ్మయి, బిఆర్‌ఎస్ నాయకులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, బాల్ రెడ్డి, ఆకుల హరిక్రిష్ణ, వెంకటేశ్ రాజు పాల్గొన్నారు.

## దీపావళి వేడుకల్లో పాల్గొన్న మంత్రి తలసాని

అడ్డగుట్ట, నవంబర్ 13 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలు, ఆరోగ్యంగా జీవించాలని భగవంతున్ని వేడుకున్నట్లు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాత్రి మారేడ్‌పల్లిలోని మంత్రి తలసాని నివాసం వద్ద నిర్వహించిన దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ మనువడు తారక్‌లతో కలిసి బాణ సంచాలు కల్చారు.

## కంటోన్మెంట్ అసెంబ్లీ నామినేషన్‌లో ఏడు తిరస్కరణ

**రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్**

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో 18 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా అందులో ఏడు మంది అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలు సక్రమంగా లేనందు వల్ల ఏడు నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫామ్ 1, బి, అపిడవిట్‌లు సక్రమంగా లేనందు వల్ల తిరస్కరించినట్లు ఆయన తెలిపారు. ప్రధాన పార్టీలకు చెందిన లాస్య నందిత (బిఆర్‌ఎస్), ఎన్.శ్రీగణేష్ (బిజెపి), వెన్నెల నేషల్ (కాంగ్రెస్), బూడిద కర్నాకర్ (బిఎస్‌పి) పార్టీలకు చెందిన అభ్యర్థుల నామినేష న్ల పత్రాలు సక్రమంగా ఉన్నాయని మధుకర్ నాయక్ తెలిపారు.

### చార్మినార్ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో 14 మంది అభ్యర్థులు

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : చార్మినార్ నియోజకవర్గం నుంచి 14 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న తెలిపారు. ఇరవై రెండు మంది అభ్యర్థుల నామినేషన్లు స్క్రూటీన్లో పరిశీలించగా సరైన పత్రాలు లేని ఎనిమిది మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించామని ఆయన తెలియజేశారు.

## ప్రజా కవి కాళోజీ సేవలు మరువలేనివి

సైఫాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రముఖ ప్రజా కవి కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా తెలంగాణ యువతను మేల్కొలిపారని, తెలంగాణ సాధన కోసం నిరంతరం రచనలు చేశారని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. కాళోజీ వర్ధంతిను పురస్కరించుకుని సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన రచనల ద్వారా వెలుగెత్తి చాటి యువతలో చైతన్యం తీసుకువచ్చారని ఆయన వివరించారు. కాళోజి పోరాటాన్ని, రచనలను స్పూర్తిగా తీసుకుని నేటి యువతరం అన్యాయాలను ఎదిరించాలని పిలుపునిచ్చారు. కాళోజి తెలంగాణ కోసం చేసిన పోరాటాలను, రచనలు తెలంగాణ ప్రజలు ఎన్నటికి మరువలేరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేష్, శారద, యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం



సమావేశంలో మాట్లాడుతున్న డా.వి.ఎల్.రాజు

**డా.వి.ఎల్.రాజు హెచ్చరిక**

సైఫాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మనువాద దోపిడీ శక్తులు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపడతున్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మాల మహానాడు జాతీయ కమిటి హెచ్చరించింది. వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినా, దానికి మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీలను సమాధి చేస్తామని కమిటి జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు హెచ్చరించారు. సోమవారం హిమాయత్‌నగర్‌లో పరివర్తన లా ఛాంబర్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ చేపట్టిన ఎంఆర్‌పిఎస్ ఉద్యమం ఆవాస్తవాల పునాదులపునాదులపై వచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందారని, విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ముందువరసలో ఉన్నారని ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్లలో అన్ని మాదిగజాతి అనుభవించిందని, నిజానికి మాల, ఉపకులాలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. సోమవారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక వివేకనగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, ఎం.శంకరయ్య, వీ.బాలయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, కోశాధికారి సిహెచ్.శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఏ.బాలకుమార్, ప్రాజెక్టు చైర్మన్ టి.రవీందర్‌గుప్త, గుడిశెట్టి శంకరయ్య, సభ్యులు పల్లెర్ల రమేశ్, సురేందర్‌గుప్త, బాలచందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాలలోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలన్నారు.

## మాగంటి, అజారుద్దీన్‌ల అభ్యర్థిత్వంపై న్యాయపోరాటం



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నవీన్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 13,ప్రభా తవార్త: జూబ్లీహిల్స్, నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లలో జరిగిన అవకతవకలపై న్యాయపోరాటం చేస్తామని జూబ్లీహిల్స్ నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్‌యాదవ్ ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటిగోపీనాథ్ అఫిడవిట్‌లో కుటుంబ వివరాలు సరిగ్గా పొందుపరచలేదని,అలాగే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ తమ అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని దీనిపై ఆర్‌వోకు ఫిర్యాదు చేసినా సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. దీంతో ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. అలాగే మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు హైకోర్టులో సైతం కేసు వేసి న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయం ఖాయం : కోట నీలిమ



పద్మారావునగర్‌లో ప్రచారం చేస్తున్న డాక్టర్ కోట నీలిమ

సికింద్రాబాద్, నవంబర్ 13 ప్రభాతవార్త: బన్సీలా లాల్‌పేట్ డివిజన్‌లోని పద్మారా వునగర్‌లోని పలు కాలనీలలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట నీలిమ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం జరిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అమలు చేసే గ్యారెంటీలను ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే బడుగు బలహీన వార్గల జీవితాల్లో పెను మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరం జీవి, నాగేష్ సాయి, రామకృష్ణ పాల్గొన్నారు.

## దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమం



దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, వ్యాపారి వేత్త,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : దీపావళీ సందర్భంగా వ్యాపారి వేత్త, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో సోమవారం సూరజ్ లేజెండ్‌లో దీపావళీ స్నేహ మిలన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను వ్యాపారులు శాలువ కప్పి సన్మానించారు. వ్యాపారులు రాజేష్ కుమార్ అగర్వాల్,సురేందర్ అగర్వాల్,ముకుంద్ లాల్ అగర్వాల్,డాక్టర్,అజయ్ కుమార్ అగర్వాల్,కైలాస్ అగర్వాల్,నావల్ బన్సల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కమిషన్ అంటే కాలయాపనే

### మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

సైఫాబాద్, నవంబర్ 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో మంద కృష్ణ నేతృత్వంలో నిర్వహించిన మాదిగల విశ్వరూపం మహాసభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరై ఎస్సీ వర్గీకరణపై ఒక ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని ప్రకటన చేయడం మాదిగలను మరోసారి మోసం చేయడమే అని తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. కమిషన్ వేయడం అంటే కాలయాపన చేయడమే అని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విరామం లేకుండా దేశంలో చేస్తున్న ఏకైక ఉద్యమం అని తెలిపారు. మాదిగలు న్యాయమైన డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణను చేసి తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని అవిశ్రాంతంగా ఉద్యమం చేస్తున్న సంగతి భారతదేశ పాలకులకు తెలుసని, అలాంటి ఉద్యమం గుర్తించి రాష్ట్రానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడి కమిషన్ల పేరుతో కలయాపన చేయవద్దని, మాదిగలకు ఇంతకుముందే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి మరిచిపోయి ఇప్పుడు మళ్లీ మొదటికి వచ్చి ఎస్సీ వర్గీకరణపై కమిషన్ ఇస్తామని ప్రకటించడం మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు స్పష్టం అవుతుందన్నారు. 1997లో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం వేసిందని తెలిపారు. ఆ రెండు కమిషన్లు దేశంలోని మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారికి వెంటనే ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలని నివేదించారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ఏ కులాలను ఏ విధంగా ఓటు బ్యాంకుగా మలుచుకోవాలో బాగా తెలిసిన వ్యక్తి అని, కానీ ఈ వర్గాలకు ఏ మాత్రం న్యాయం చేయని ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు.

## నేటి నుంచి మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు



అల్వాల్, నవంబరు 13 ప్రభాతవార్త: అల్వాల్ కానాజీగుడాలోని మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో నేటి నుంచి కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు సంబంధించిన వివరాలను ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి వివరించారు. ఈ నెల 14 మంగళవారం నుంచి నెల రోజులు పాటు కార్తీకమాస ఉత్సవాలు సాగుతాయని తెలిపారు. ప్రతి సోమవారం మహా స్పటిక శివ లింగానికి భక్తులుచే సహస్ర లింగార్చన, రుద్ర హోమము ఉంటాయన్నారు. నవగ్రహ దోషాలు నివారణ, విద్య, వివాహ, కీర్తి, ఐశ్వర్య, సౌభాగ్య, ఆయురారోగ్య, మనశ్శాంతి కొరకు ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి భక్తుడు 121 రూపాయలు విరాళం అందించవచ్చని పేర్కొన్నారు. కార్తీక మాస ఉత్సవాలులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలి కోరారు.

## స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : అడ్వకేట్ వినోద్



మారేడ్‌పల్లి హిందూ స్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫ్లారాలను నిర్మించిన దాతలు వినోద్,శ్రీనివాస్

అడ్డగుట్ట, నవంబర్ 13 ప్రభాతవార్త: స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందకు రావాలని సీనియర్ అడ్వకేట్ వినోద్, ప్రముఖ వ్యాపార వేత్త శ్రీనివాస్ రావ్‌లు తెలిపారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన నిర్మించిన బర్నింగ్ కర్మషెడ్లను వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. కర్మషెడ్లను నిర్మించేందుకు సహకరించిన దాతలను హిందూ స్మశాన వాటిక వెల్ఫేర్ అసోసియేషన్ కేర్‌టేకర్ సదానంద్, అధ్యక్షులు వెంకటస్వామి, ప్రతినిధులు జి.మల్లేశ్, వెంకటేశ్, లక్ష్మణ్, ఉమా శంకర్, హంసరాజ్, మురళీలు పాల్గొని దాతలకు అభినందనలు తెలియజేశారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని సోమవారం 1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య,రామారావు, అజిత్ కళ్యాణ్, నర్సింహ్మా, మారుతీ గౌడ్, జహింగీర్ తదితరులు పాల్గొన్నారు.

### బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి 12 మంది అభ్యర్థులు పోటీ

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి 12 అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధశరధ్ సింగ్ రాథోడ్ తెలిపారు.

## నార్సింగిలో కన్నుల పండువగా 'సదర్' ఉత్సవాలు



నార్సింగిలో సదర్ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ తదితరులు

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని నార్సింగిలో యాదవులు చేపట్టిన "సదర్" ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. స్థానిక దున్నపోతులతో పాటు హర్యానకు చెందిన భారీ దున్నపోతులను తీసుకు వచ్చిన యాదవులు వాటిని అందంగా అలంకరించి వాటితో డప్పుల దర్వుకు అనుగుణంగా ఆడుతూ, పాడుతూ నృత్యాలు చేయించారు. దున్నపోతు రెండు కాళ్లను ఎదపై పెట్టుకొని యాదవ సోదరులు చేసిన పలు సాహసోపేతమైన నృత్యాలు ఆహుతులను అబ్బురపరిచాయి. వ్యవసాయం, పశు సంపద అంతరించి పోతున్న తరుణంలో సైతం దున్నపోతులను అందంగా అలంకరించి, పుర వీధులలో భారీ ఊరేగింపుతో నిర్వహించిన సదర్ ఉత్సవాలు చిన్నా, పెద్దలందరిని అలరించాయి. యాదవ సోదరులు తమ దున్నపోతులను అందంగా తయారు చేయడంతో పాటు వినూత్న రీతిలో వాటితో నృత్యాలు చేయించి శభాష్ అనిపించుకున్నారు. నార్సింగితో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వందలాదిగా తరలి వచ్చి సదర్ ఉతస్సవాలను తిలకించారు. నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదర్ వేడుకలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని యువతతో కలిసి ఆడిపాడారు. అనంతరం ఆయన మాట్లాడు తూ పండగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు ఉపకరిస్తాయన్నారు. పెద్దలంతా మన ధర్మంను ఆచరిస్తూ, బిడ్డలతో కూడా ఆచరింపచే యాలన్నారు. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సీనియర్ నేత పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, గండిపేట్ మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు గొల్ల నాగేష్ యాదవ్, మేకల ప్రవీణ్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, పొన్న రమేష్, పత్తి శ్రీకాంత్, రాజేష్, రాజుల తోపాటు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## బిఆర్ఎస్ విధి విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురి చేరికలు

**ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు**



కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురు తమ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం కెపిహెచ్‌బికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బైరెడ్డి రాధికరెడ్డి మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెతో పాటు మరో 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కానీ పనులు నేడు ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు చేసి చూపించారని, ఇటువంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు గెలుపొందాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ బాబురావు, కెపిహెచ్‌బి నాయకురాలు జ్యోతిరావు తదితరులు పాల్గొన్నారు.

**లోక్‌సత్తా పార్టీ నాయకుల చేరిక..** అల్లాపూర్ లోక్‌సత్తా పార్టీకి చెందిన షేక్ వాసిం, షేక్ అజీజ్‌తో పాటు 35మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎల్లప్పుడు మైనార్టీ సంక్షేమం కొరకు పాటుపడతారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఒకపక్క అభివృద్ధి మరొకపక్క సంక్షేమం మరోపక్క మతసామరస్యాన్ని పాటిస్తూ అందరూ అన్నదమ్ములవలే కలిసి ఉండేటల్లు శాంతిభద్రతలు కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

## యువత చూపు బిఆర్ఎస్ పార్టీ వైపు

**శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ**

**బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆరెకపూడి గాంధీ ఇంటింటి ప్రచారం**



గోపన్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఆరెకపూడి గాంధీ, సాయిబాబా

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త : తెలంగాణ యువత నేడు బిఆర్ఎస్ వైపు చూస్తుందని, రాబోయే తరాల బంగారు భవిష్యత్తు బిఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలంగాణ ప్రజలు, యువత భావిస్తున్నారని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్న ఎంతోమంది యువత నేడు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి, తాండా, ఎన్‌టిఆర్ నగర్, తాజ్‌నగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీకి స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అంతకుముందు ఎన్‌టిఆర్‌నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఐటి కారిడార్‌కు ఆనుకొని ఉన్న గోపన్‌పల్లి ప్రాంతం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నగరంతో సంబంధం లేకుండా, ఎటువంటి అభివృద్ధి జరుగకుండా ఉండేదన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో ప్రత్యేక నిధులతో గోపన్‌పల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం దిశగా తీసుకువెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎన్‌టిఆర్‌నగర్, తాజ్‌నగర్ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండే వారని, నేడు ఈ బస్తీల్లో పూర్తి మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. గోపన్‌పల్లి ప్రాంతానికి సరైన రహదారి సౌకర్యం సైతం గతంలో లేకపోగా, కోట్లాది రూపాయల నిధులతో రహదారులను అభివృద్ధి చేసి, ప్రజా రవాణాను మెరుగుపర్చిన విషయాన్ని గుర్తుచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరోసారి విజయం సాధించి నియోజకవర్గం గడ్డపై గులాబి జెండాను ఏగురవేసేందుకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని గమనించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. అనంతరం మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల యువత స్థానిక బిఆర్ఎస్ నాయకుడు అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీలో చేరిన యువకులను బిఆర్ఎస్ కండువాలతో ఆహ్వానించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలోని యువత కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తమ ఉజ్వల భవిష్యత్తు కోసం మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ముఖ్యంగా గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం 9వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయడం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుకగా అందించేందుకు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, రాజు నాయక్, చెన్నంరాజు, సత్యనారాయణ, అనీల్, విజయ్‌భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాగం జంగయ్యయాదవ్, నరేష్,సతీష్ ముదిరాజ్, అంజమ్మ, రాజు ముదిరాజ్, జగదీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి నామినేషన్లు తిరస్కరణ

ధర్నాచౌక్, నవంబర్ 13, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఇద్దరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని ఆర్‌ఓ లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 3 నుండి 10 వరకు జరిగిన నామినేషన్లలో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి 35 మంది నామినేషన్‌లు దాఖలు చేశారని, ఆ నామినేషన్ల ఉపసంహరణ, పరిశీలనలో భాగంగా ఇద్దరి నామినేషన్లు తిరస్కరించామని అన్నారు. బీజేపీ నుండి నామినేషన్ వేసిన స్నేహారెడ్డి ఏ, బి ఫారం దాఖలు చేయకపోవటం వల్ల ఆమె నామినేషన్ తిరస్కరించబడిందని, అదే విధంగా ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన తగరం అనిల్‌కుమార్ ప్రపోజర్స్ 13 మందివి సబ్‌మిట్ చేయగా అందులో నలుగురి అడ్రస్‌లు ముషీరాబాద్‌కు చెందిన వారు కాకపోవటంతో ఆయన నామినేషన్ తిరస్కరించినట్లు ఆర్‌ఓ తెలిపారు. ప్రపోజర్స్ మినిమం పది మంది ఉండాల్సి ఉండగా అనిల్ కుమార్‌కు సంబంధించి 9 మంది ప్రపోజర్స్ మాత్రమే ఉండటం వల్ల నామినేషన్ తిరస్కరించవలసి వచ్చిందని ఆయన వివరించారు.

### గోవులకు గడ్డి వేసిన భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త



అఫ్జల్‌గంజ్, నవంబర్ 13 ప్రభాతవార్త: కుల, మతాలకు అతీతంగా గోవులను రక్షించాల్సిన అవసరం, భాధ్యత ప్రతి ఒకరిపై ఉందని తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త అన్నారు. అధిక మాస శ్రావణ అమావాస్య ను పురస్కరించుకుని బుధవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న గోశాలలో గోవులకు పూజలు చేసి గడ్డివేశారు. ఈకార్యక్రమంలో రంజనీశ్రీరామోజ్, సూర్యశుక్లా, వినిత్‌యాదవ్, వినయ్ తివారి,సునీల్ అగర్వాల్, సునీల్‌తివారి, దిలిప్ తివారి, రామేశ్వర్ తివారి తదితరులు పాల్గొన్నారు.

**PROCLAMATION**
**IN THE COURT OF THE IIND ADDL. SENIOR CIVIL JUDGE AT BIDAR**
**O.S.No. 69/2017**

**Smt. Meerabai** W/o Namdev Reddy Dandame age 55 years, Occu: Household R/o and agriculture R/o Ghodampally Village taluka and District Bidar through her General Power of Attorney holder namely Namdevreddy son of Vithal Reddy Dandame age 65 years, Occ: Agriculture R/o Village Ghodampally Tq. & Dist. Bidar. **...Plaintiff**

//Versus//

**KAMALKISHORE** S/o MAHAVEER PRASAD AGRAWAL died L.R. of defendant.
**1-a) ASHA** W/o Late Kamalkishore Agrawal age 59 years, R/o H.No.413 Agrawal Chamber, King Koti, Hyderabad, Telangana.
Notice to defendant No.1(a)
**ASHA** W/o Late Kamalkishore Agrawal age 59 years, R/o H.No.413 Agrawal Chamber, King Koti, Hyderabad, Telangana.
Whereas above named plaintiff have filed the suit against the defendant for suit for declaration of Ownership, perpetual injunction and cancellation of sale deed document bearing number 3315/2003-04 dated 17-10-2003 executed by the plaintiff in favour of the defendant.
This court issued several notices to you, but same is returned unserved which shows that you are avoiding to receive the said notices, therefore you are hereby directed to appear before this houourable court in person or through pleader duly instructed on or before **16th December 2023** at about **11.00 A.M.** failing which the case will be heard and determined as per law.
*Given under my hand and seal of this court on this the* ***8th day of November 2023 at Bidar.***
By Order of the Court
**Sd/- Chief Ministerial Officer**
**IInd Addl, Senior Civil Judge & CJM at Bidar**

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONDAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: KUSHAIGUDA**
**A.S. No. 135 OF 2022**
Between:
**G. Arjun Reddy & others** **...Appellants**
AND
**Salla Veera Reddy & others** **...Respondents**
To
**1. Smt. Chamakura Narsamma,**
W/o. Late Sri Ch. Veera Reddy, **...Respondent No.3**
**2. Chamakura Kamalakar Reddy,**
S/o. Late Sri Ch. Veera Reddy, **...Respondent No.4**
**3. Chamakura Amrender Reddy,**
S/o. Late Sri Ch. Veera Reddy, **...Respondent No.5**
Respondent Nos. (3) to (5) are residing at H.No.2-1-69/8/1, Laxma Reddy Colony, Uppal, Medchal-Malkajgiri Dist.
**NOTICE**
Whereas the Appellants herein have filed the above Appeal U/Order XLI Rule 1 of C.P.C. praying the Hon'ble Court to allow the Appeal and set-aside the Judgment & Decree dated 30.01.2018 in O.S. No.41 of 2008, on the file of I Addl. Junior Civil Judge, Ranga Reddy District, at L.B. Nagar etc., for that reason, you are hereby called upon to be present in person or through your Counsel duly instructed on the **20th day of November, 2023, at 10-30 a.m.** before the said Court, failing which, you will be set ex-parte and the matter will be decided on merits.
//BY ORDER OF THE COURT//
**V. SRIHARI,**
**A. SUDHAKAR**
**ADVOCATES**
Office at12-13-829/4, Street No.1, Lane2, Kimtee Colony, Tarnaka, Secunderabad-17.
**ADVOCATE FOR APPELLANTS**

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR**
**O.S.No. 714 of 2023**
Between :
**1. Smt. Chovva Suguna,**
W/o. late C. Satyanarayana, Aged about 60 years, Occ: Retd. Employee
**2. Chovva Rakesh,**
S/o. late C. Satyanarayana, Aged about 32 years, Occ: Govt. Employee
**3. Chovva Dinesh,**
S/o. late C. Satyanarayana, Aged about 31 years, Occ: Pvt. Employee
All are R/o. H.No.10-1-80/9/1, Plot No.5, New Padma Nagar Colony, Lingojiguda, Karmanghat, Saroornagar Mandal, R.R.District-500079 **..Plaintiffs**
And
**1. The Tahsildar,**
Saroornagar Mandal, R.R.District.
**2. All concerned** **...Defendants**
To
**All concerned**
Take notice that the plaintiffs filed the above suit for declaration to declare the plaintiffs as legal heirs of the deceased C.Satyanarayana, who died on 10-06-2004. The above suit is posted to **22-11-2023** If any person having any objection in respect of the claim made by the plaintiffs, they may appear before the said Hon'ble Court **at 10.30 a.m.** by person or through an Advocate, failing which the matter will be decided on merits.
// BY ORDER OF THE COURT //
**PUNEM SRIVANI**
**Advocate**
H.No.3-1-587, Kakatita Nagar, Road No.1/1A, L.B.Nagar, Hyderabad - 500074
**Ph. 6302444873**
**Counsel for the Plaintiffs**



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న యువకులు

**చేర్యాల, నవంబర్ 13, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారని ఆ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేర్యాలమండలం కొత్తదొమ్మాట గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన 30 మంది యువకులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తని కంటికి రెప్పలా చూసుకుంటామని, బీజేపి, కాంగ్రెస్ పార్టీలను ఎవరు నమ్మొద్దని అన్నారు. పార్టీలో కొలిపాక వెంకటేశ్, తిరుపతి, అంజయ్య, కొలిపాక వెంకటేష్, కొలిపాక ఆంజనేయులు, బసవరాజుల కర్ణాకర్, కొమ్మరాజుల బాబు, కనకయ్య చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి, ఉపసర్పంచ్ బాబు, బీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర సాగర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక



డిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**టేక్మాల్, నవంబరు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామానికి చెందిన 16 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు సిడబ్లుసి శాశ్వత సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ(డిఆర్) సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరినవారిలో ఎల్లుపేట నరేందర్‌రెడ్డి, వెంకట్ గౌడ్, యూసుఫ్, కర్రె రమేష్, కర్రె పోచయ్య, క్రిష్ణ, ఎర్ర పాలు, యాదయ్య, మల్లయ్య, బాలయ్య, రాజు, అశోక్, సామెల్ తదితరులున్నారు.

## మురళీయాదవ్ సమక్షంలో బిజెపిలో పలువురు చేరిక



మురళీయాదవ్ సమక్షంలో బిజెపిలో చేరిన నాయకులు తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:** బిజెపి నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్ సమక్షంలో సోమవారం పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ మేరకు జగ్గంపేట టిఆర్ఎస్ నాయకుల తో పాటు తీన్మార్ మల్లన్న ముఖ్య అనుచరుడు బిజెపిలో చేరారు. మురళయాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులు

**బెజ్జంకి, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలోని పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులకు ండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్,శానగొండ శ్రావణ్, శ్రీనివాస్‌గౌడ్, రవి, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఇన్‌చార్జి సర్పంచి



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఇన్‌చార్జి సర్పంచి ఉమారాణి శ్రీకాంత్

**కొల్చారం, నవంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. కొల్చారం జెడ్పీటీసీ స్వగ్రామంలో సర్పంచి కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి సమక్షంలో వరిగుంతం ఇంచార్జి సర్పంచి ఉమారాణి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గ్రామంలో మరికొంత మంది బీఆర్ఎస్ ముఖ్య నేతల చూపు కాంగ్రెస్ వైపు ఉందని విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా మొన్న రాంపూర్ సర్పంచి రాంరెడ్డి, పోతిరెడ్డి సర్పంచి సువర్ణ రమేష్, పోతిరెడ్డి శేఖర్‌రెడ్డిలు, మాజీ ఎంపీటీసీ రూప్లా నాయక్ ఇలా వరుస కట్టి నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఒకంత బీఆర్ఎస్ పార్టీ నేతల్లో కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుహాసినిరెడ్డి, వరిగుంతం మాజీ సర్పంచి విజయ్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, రూప్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వాహనాల తనిఖీ

**చిన్నశంకరంపేట, నవంబర్ 12,ప్రభాతవార్త:** ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న తరుణంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం చిన్నశంకరంపేట శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీచేసి పంపిస్తున్నారు. అనుమానం వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నారాయణ కోరారు.



చిన్నశంకరంపేటలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

# హరీష్‌రావుకు సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానాల అందజేత

**సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త :** త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అందిస్తామని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మేదరి సంఘం, విశ్వ బ్రాహ్మణ పోచమ్మ సంఘం ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం చేసి సోమవారం సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డికి అందజేశారు.



హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం అందిస్తున్న దృశ్యం

**టి.ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు**

మంత్రి హరీష్‌రావుకు తమ సంపూర్ణ మద్దతు అందజేస్తామని టి.ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఇన్ చార్జి దండోరా శివరాజ్‌లు తెలిపారు. జిల్లా కేంద్రం లోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వెల్లడించారు. టి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ, జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అదేశాల మేరకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

**చిన్నకోడూరులో...**

హరీష్‌రావు వెంటే మేమంతా ఉంటామని చిన్నకోడూరుకు చెందిన ఈవెంట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మాణం చేసి ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, కీసర పాపయ్య, కామిని ఉమేష్‌చంద్ర, సదానందంగౌడ్, కనకరాజు, కుంటయ్య, శ్రీనివాస్, కొండం రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రేగొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన ప్రజలు

## బిఆర్ఎస్‌లో చేరిన యువత

**హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేగొండ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువత బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ తనయుడు వొడితల ఇంద్రనీల్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించిన ఘనత కెసిఆర్ దేనని వారు కితాబునిచ్చారు. ఈ సందర్భంగా వంద మంది బిఆర్ఎస్‌లో చేరారు.

**అక్కన్నపేట మండలంలో గిరిజనులు ....**



బిఆర్ఎస్ పార్టీలో చేరిన గిరిజనులు

మండలంలోని వివిధతండాలకు చెందిన గిరిజనులు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సమక్షంలో కండువాలు కప్పుకుని బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గిరిజనుల అభ్యున్నతికి అభివృద్ధికి చేయూతనిలుస్తూ ప్రతీ తండను గ్రామపంచాయితీ తీర్చిద్దిని ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గుగులోతు రాజ లింగంనాయక్, భూక్య చందర్‌నాయక్, గుగులోతు గోవిందనాయక్, గుగులోతు హేమనాయక్, భూక్య సుమన్‌నాయక్ 70మంది గిరిజనులు పాల్గొన్నారు.

## సి-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీలు సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్‌కుమార్**



ప్రజలకు సి విజిల్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సంజయ్‌కుమార్

**పాపన్నపేట, నవంబరు 13, ప్రభాతవార్త:** ఎన్నికల అధికారులు కల్పించిన సౌకర్యాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని లక్ష్మీ నగర్, నార్సింగ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సంజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ సి-విజిల్‌తో కలిగే ప్రయోజ నాలను వివరిస్తూ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోబాలకు పాల్పడుతున్నా ఈ ఆప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు. సి విజిల్ యాప్‌తో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని, అందుకు ప్రజలు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సి విజిల్‌ను ప్లే స్టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. 1950 టోల్ ఫ్రీ నంబరును సైతం ప్రజలు వినియోగించు కోవాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును సద్విని యోగం చేసుకోవాలని ఓటర్లను సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక నిఘా కోసం ఎస్ఎ స్‌టి, ఎఫ్ఎస్‌టి టీంలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, నవంబర్ 3, ప్రభాతవార్త**

కొండపాక గ్రామానికి చెందిన నల్ల రామయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు, గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి రూ॥ 10 వేల ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద మృతుని కుటుంబనికి ఆర్థిక సహాయం అందించినందుకు ఆయనకు రుణపడి ఉంటామని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా అమ్మవార్ల చీర నేత శోభ యాత్ర

**కొండపాక, నవంబర్ 13 ప్రభాతవార్త :** దుద్దెడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాల పోచమ్మ, దూసకుంట నల్ల పోచమ్మలకు మార్కండేయ పద్మశాలి సమాజం దీపావళి పండుగ సందర్భంగా బోనాలు సమర్పించారు. అంతకుముందు అమ్మవార్లకు రథంపై చీర నేసే కార్యక్రమం నిర్వహించారు. రథం గ్రామంలోని ప్రధాన వీదుల గుండా శోభ యాత్ర నిర్వహించగా భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంటా నర్సారెడ్డి, సర్పంచ్ అరెపల్లి మహదేవ్, ఎంపిటిసి గురజాడ బాలాజీ, గడిపల్లి భాస్కర్, ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, అనంతుల నరేందర్, ర్యాగల దుర్గయ్య, మంచాల చిన్న శ్రీనివాస్, తదితరులు శోభ యాత్రలో పాల్గొని మొక్కుకున్నారు. కార్యక్రమంలో అ సంఘం అధ్యక్షుడు బొజ్జ మహదేవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సలహాదారుడు వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ మల్లేశం, బొజ్జ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



దుద్దెడలో అమ్మవార్లుకు చీరను నేస్తున్న దృశ్యం



కొనుగోలు కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్

**హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గం లోని అక్కన్నపేట మండలం జనగాం, చౌటపల్లి, పెద్దతండాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా ప్రాజెక్టు మేనేజరు విద్యాసాగర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో ఉన్న రికార్డులు తనిఖీ చేయడంతోపాటు రైతులను కొనుగోళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్,డిఎంజి ప్రసాద్,వివొఎలు అనిత,కౌసల్య,రేణుక,రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు



బిజెపిలో చేరిన వారితో సురేష్‌గౌడ్, రమేష్‌యాదవ్

**ములుగు, నవంబర్ 13 (ప్రభాతవార్త):** ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిజెపి జిల్లా నాయకుడు చెట్టి సురేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన మున్నూరు స్వదేశ్, పిట్ల యాదగిరి, గూడెపు యాదయ్య,చింత లచ్చయ్య, జనార్ధన్, బొడ్డు భూపాల్, లంబాడి చంద్రయ్య, దప్పు శివలకు సురేష్‌గౌడ్, రమేష్‌యాదవ్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, అచ్చాయిపల్లి మాజీ సర్పంచ్ ఈశ్వర్‌సింగ్, భాస్కర్ పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు తీర్మాన పత్రాలు అందజేసిన జహంగీర్



తీర్మాన పత్రాలను సిఎం కెసిఆర్‌కు అందజేస్తున్న ఎఎంసి చైర్మన్ జహంగీర్

**ములుగు, నవంబర్ 13 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ జలాశయంలో సర్వం కోల్పోయిన మామిడ్యాల గ్రామానికి చెందిన అన్ని కుల సంఘాల వారు కెసిఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి అట్టి పత్రాలను ఏఎంసి చైర్మన్ జహంగీర్‌కు అందజేశారు. సోమవారం తీర్మాన పత్రాలను జహంగీర్ సిఎం కెసిఆర్‌కు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

**చిన్నశంకరంపేట, నవంబర్ 12,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

అవినితి పాలన సాగిస్తున్న బిఆర్ఎస్‌ను తరిమికోట్టాలని మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధి జంగరాయి ఉప సర్పంచి,బిఆర్ఎస్ నాయకుడు లక్ష్మీపతి కాంగ్రెస్‌లో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం స్థానిక విలేఖరుల సమావేశంలో రోహిత్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైన ఉందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలాగే జంగరాయి గ్రామ యువత, తండాలలోని యువత రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి, మేడి గణేష్ బోయిని అరుణ,రంగారావు, గంగా నరేందర్, కోదూరి రమేష్‌గౌడ్, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకులు రెడ్డి ప్రదిప్,తోట వెంకట్,సుధాకర్, మేడి మురళి, కోదూరి రంజిత్, ఎర్రి సురేష్, హెమ స్వామి, నేనావత్ పెంట్యానాయక్, సాయిబాబ,నర్సింలుగౌడ్ తదితరులున్నారు.

## బగళాముఖి శక్తిపీఠంలో అమావాస్య మహా మంత్ర హవనం

**శివ్వంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బగళాముఖి ట్రస్టు సభ్యుల సహకారంతో, దాతల విరాళాలతో నూతనంగా నిర్మితమైన అత్యంత శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీబగళాముఖి శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా సోమవారం బగళాముఖి మహా మంత్ర హావనం అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరిగింది. బగళాముఖి ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీత వర్ణ వస్త్రాలతో అలంకరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి హావన తిలకంతో పాటు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బగళాముఖి ట్రస్టు సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త కుటుంబ సభ్యులు అమావాస్య సందర్భంగా తమ స్వంత డబ్బులతో అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం జరిగింది.



మాట్లాడుతున్న శాఖమూరి యాదగిరి

## అన్ని రాజకీయ పార్టీలు దళితుల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో చేర్చాలి

**హోళియో దాసరి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి**

**నర్సాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:** దళితుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పేర్కొంటూ అన్ని రాజకీయ పార్టీలు మెనిఫెస్టోలో చేర్చాలని హోళియో దాసరి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి, హోళియో దాసరి హక్కుల పోరాట సమితి నేతలుడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, బోర్డు సభ్యులను, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను నియమించాలని, అట్రాసిటీ చట్టం, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టంతోపాటు ఎస్సీ రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ శీతకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టి ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి జగన్,. శాఖమూరి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయుటిఎస్ నూతన కార్యవర్గం ఏర్పాటు





ఎస్టీయుటిఎస్ నూతన కార్యవర్గం

**నిజాంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండలకేంద్రంలో సోమవారం ఎస్టియుటిఎస్ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రణీద్‌కుమార్, రాజగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు కమిటీ ఎలక్షన్ పరిశీలకులుగా రవీందర్‌గౌడ్, ఇంద్రసేనాచారి వ్యవహరించారు. నూతన కమిటీలో భాగంగా అధ్యక్షులుగా ఎన్.నవీన్ రత్నాకర్, ప్రధాన కార్యదర్శిగా బి.శ్రీకాంత్, కోశాధికారిగా గుడ్ల శ్రీకాంత్, మండల బాధ్యులు ఎన్నుకోబడ్డారు. మండల స్థాయి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జిల్లా స్థాయి కౌన్సిలర్లుగా ప్రతిపాదించిన వారిలో జి.ప్రభాకర్, డి. మోహన్, కే.వై. శ్రీధర్‌రావు మరియు సిహెచ్ శ్రీనివాసనఉన్నారు.

## గీతంలో పీహెచ్‌డీకి ప్రవేశాలు

**పటాన్‌చెరు, నవంబర్ 12, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికిగాను పిహెచ్‌డీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గీత విశ్వవిద్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. గీతం హైదరబాద్, విశాఖపట్టణం, బెంగళూరులలోని ఇంజనీరింగ్, సెన్సెస్ ఫార్మసీ, మెనేజ్‌మేంట్ హ్యూమానిటీస్, న్యాయశాస్త్రం, పబ్లిక్ పాలసీలతో పిహెచ్‌డి చేయాలని ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. కోర్సులో చేరిన పరిశోధక విద్యార్థులకు అత్యాధునిక పరిశోధనా సౌకర్యాలు, నెలవారి రూ.40వేల మూర్తి ఎక్సలెన్స్ ఫెలోషిప్, పత్ర సమర్పణ, వివిధ సదస్సులలో పాల్గోనడానికి వీలు కల్పించడంతో పాటు ఇంటర్నిప్, టీచింగ్ అసిస్టెంటిషిప్ ద్వారుదివేటప్పుడే సంపాదించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా కోర్సులకు దరఖాస్తులు చేయాలనుకునే వారికి సంబంధిత డొమెన్‌లో కనీసం 75 శాతం నాలుగేళ్ల డిగ్రిని కలిగి ఉండాలని, లేదా సంబంధిత డొమెన్‌లో మాస్టర్స్ మూడేళ్ల డిగ్రిని 55 శాతంతో కలిగి ఉండాలని అన్నారు. దరఖాస్తులను ఈ నెల 20వ తేది లోగా సమర్పించాలని, అన్‌లైన్ పిహెచ్ ప్రవేశ పరిక్షను డిసెంబర్ 10న నిర్వహిస్తామని,తుదిఫలితాలను జనవరి 12,2024న వెల్లడిస్తామని తెలియచేశారు. ఆసక్తిగల అభ్యర్థులు మరితం సమాచారం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఈడియు పిహెచ్‌డి సందర్శించాలని లేదా పిహెచ్‌డిఎస్‌పిపిఓఆర్‌టి గీతం.ఈడీబి కు ఈ మెయిల్ చేయాలని సూచించారు.

## ముగిసిన నామినేషన్ల పరిశీలన



వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ శరత్

**పటాన్‌చెరు, నవంబర్ 12,ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నిక నామినేషన్ల పరిశీలన రిటర్నింగ్ అధికారి దేవుజ ఆధ్వర్యంలో సోమవారం ముగిసింది. మొత్తం 32 మంది అభ్యర్థులకుగాను 25 మంది అభ్యర్థులు పరిశీలనలో నిలిచారు.అందులో వివిధ పార్టీలకు చెందిన 25 మంది అభ్యర్థులకుగాను, 9 మంది స్వతంత్రులుగా బరిలో ఉన్నారు. సరైన వివరాలు పొందు పర్చడంలో తేడాలు ఉన్న ఎడుగురు అభ్యర్థుల నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారి రిజెక్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## లకుడారం ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మృతి

**కొండపాక, నవంబర్ 13, ప్రభాతవార్త :** లకుడారం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న శ్రీనివాస్ సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతు మృతి చెందినట్లు సహచర ఉపాధ్యాయులు తెలిపారు. ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన సేవలను గుర్తు చేసుకుని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, జె. వెంకటయ , రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుడు విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్

**కొల్చారం, నవంబర్ 13 ప్రభాతవార్త:** అత్తింటివారు పోలీస్ స్టేషన్‌కు పట్టించారంటూ యువకుడు విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేసిన సంఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు సోమవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గిరిజన తండాకు చెందిన లంబాడి దేవిసింగ్ పనిపాట లేకుండా తిరుగుతూ మద్యానికి బానిసై భార్య శిరీషను తరచూ కొట్టేవాడని తెలిపారు. ఆదివారం మద్యం సేవించిన దేవిసింగ్ అదే మత్తులో భార్య చితకొట్టినట్లు, అడ్డు వచ్చిన అత్తను సైతం కొట్టడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు మందలించారు. దీంతో తనదేమి తప్పు లేదంటూ పోలీస్ స్టేషన్ బయటకు వచ్చిన దేవిసింగ్ రోడ్డుకు ఆవల ఉన్న కరెంట్ టవర్ ఎక్కాడు, తనకు న్యాయం జరిగే వరకు టవర్ దిగేదిలేదంటూ, దూకి చస్తానంటూ బెదిరించాడు. పోలీసులు న్యాయం చేసానతమని చెప్పినా దిగకపోవడంతో అక్కడ ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రానికి వస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునితారెడ్డిలు అక్కడికి చేరుకొని న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడంతో దేవిసింగ్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## హుస్నాబాద్‌లో వ్యక్తి మిస్సింగ్

**హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గం లోని కోహెడ మండలం ఆరెపల్లి గ్రామం(చందనాయక్‌తండా)కు చెందిన వాంకుడోతు మాన్‌సింగ్(25) పదిరోజులుగా కనిపించడం లేదని బావమరిది మాలోతు జగన్ ఇటీవల హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తోట మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన్‌సింగ్ హుస్నాబాద్‌లోని హనుమాన్‌నగర్‌లో తన బావమరిదితోనే నివాసం ఉండేవాడని పది రోజుల క్రితం ఇంట్లో ఉన్న జగన్ కుమారుకునికి బయటకు వెళ్లి వస్తానని చెప్పి రాకపోవడంతో జగన్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బిఆర్‌ఎస్‌తోనే అన్ని కులాలకు న్యాయం : బిఎల్‌ఆర్



బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న చిలుకానగర్ గౌడ సంఘం నేతలు

**ఉప్పల్, నవంబరు 13 ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్‌తోనే గౌడ కులస్థులతో పాటు అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం చిలుకానగర్‌లో బిఆర్‌ఎస్ నేత నెర్లం భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో గౌడ కులస్థులకు ప్రత్యేకంగా కమ్యూనిటిహాల్, ఇతర సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్లమ్మ దేవాలయంతోపాటు, కంఠ మహేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అర్హులైన గౌడ కులస్థులకు ప్రభుత్వపథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బిఎల్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత అందిస్తామన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జెల సత్యరాజ్‌గౌడ్, సీసా నాగరాజుగౌడ్, పల్లె రాజ్‌కుమార్‌గౌడ్, వెంకన్నగౌడ్, అంజయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, బాలరాజు, రవీందర్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హబ్సిగూడ ఒయు బస్తీలో ప్రచారం నిర్వహిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

**నాచారం కాంక్రీట్ ఒపాజో రెసిడెన్సీ బిఆర్‌ఎస్‌కు మద్దతు...**

**తార్నాక, ప్రభాతవార్త:** నాచారంలోని కాంక్రీట్ ఒపాజో రెసిడెన్సీ నివాసులతో బిఆర్‌ఎస్ అభ్యర్థి బిఎల్‌ఆర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంక్రీట్ ఒపాజోఅసోసియేషన్ ప్రతినిధులు బిఎల్‌ఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. బిఎల్‌ఆర్ ఎన్నోఏండ్లుగా ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారని ఆయన ఎమ్మెల్యేగా ఉంటే స్థానిక సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా బిఎల్‌ఆర్ మాట్లాడుతూ ప్రజామోద మైన బిఆర్‌ఎస్ మేనిఫెస్టో అమలు కావాలంటే బిఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపాలని కోరారు. మంత్రి కేటీఆర్ కృషితో ఉప్పల్‌లో స్కైవాక్, శిల్పారామం ఏర్పాటు, రోడ్డు విస్తరణ, వైకుంఠదాల ఏర్పాటు, డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారం అయ్యాయని చెప్పారు. నియోజ వర్గం మరింత అభివృద్ధి కోసం బిఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్, ముత్యంరెడ్డి, కాంక్రీట్ ఒపాజో రెసిడెన్సీ అధ్యక్షులు నరసింహ్మా, శరత్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి అరవింద్, రమేష్ రెడ్డి, శ్రీధర్, కిషోర్, ఒప్పన్, సునిల్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రూ.400లకే సిలిండర్



కాలనీల్లో ప్రచారం చేస్తున్న మహేశ్వరం బిఆర్‌ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 13 ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికలప్రచారంలో భాగంగా సోమవారం ఆమె నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17, 4 డివిజన్లకు సంబంధించిన హనుమాన్‌నగర్, వెంకటగిరి కాలనీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి పనులు చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయించానని గుర్తు చేశారు. ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అన్ని హామీలు మహేశ్వరం నియోజకవర్గంలో అమలయ్యేటట్టు చూస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే నిత్యం అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

**బిజెపి కార్యకర్తల చేరిక...** కార్పొరేషన్‌లోని 38వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని మహేశ్వరి గోపియాదవ్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన పలువురు బిజెపి కార్యకర్తలు బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వారికి గులాబి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటేయండి : సబిత**

**ఎల్‌బినగర్, ప్రభాతవార్త:** అబద్ధాలు చెప్పే నాయకుల మాటలు నమ్మవద్దని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ హరిపురికాలనీలో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సబితా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వాటిని తెలుసుకొని ప్రణాళిక అబద్ధంగా పరిష్కరిస్తున్నామన్నారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌గుప్తా, గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, అరవింద్‌శర్మ, పెంబర్తి శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేరేడ్‌మెట్ చర్చిలో పాస్టర్ల ఆశీర్వాదం

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంత్‌రావు



బెరాక చర్చిలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో పాల్గొన్న మైనంపల్లి హన్మంత్‌రావు

**నేరేడ్‌మెట్, నవంబర్13 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్ బెరాక చర్చిలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో ఆయన పాల్గొని పాస్టర్ల చేత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలో 6 పథకాలను పేదలకు తప్పకుండా అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజల ఇంతకుముందే అభిమానించారని తెలిపారు. ఈ నెల 30వ తేదీనా జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రాజు, ఐజక్, నాయకులు ఎస్సార్ ప్రసాద్, చాకో, చెన్నారెడ్డి, అర్వరాజు, యాదగిరి, సందీప్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : మల్‌రెడ్డి రంగారెడ్డి



మున్సిపాలిటీ పరిధిలో ప్రచారంలో మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు



ప్రచారంలో మల్‌రెడ్డికి మద్దతుగా వేలాదిగా పాల్గొన మహిళామణులు

**తుర్కయంజాల్, నవంబర్ 13 ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని... ఇబ్రహీంపట్నంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని మల్‌రెడ్డి రంగారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్, సుందరయ్యనగర్, ఇంద్రమ్మనగర్, నవభారత కాలనీలతోపాటు తదితర కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనీ పోస్టులోని ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రతి ఇంట్లో ఉన్న మహిళలకు మహాలక్ష్మిలను చేస్తామని తెలిపారు. అవినీతి బీఆర్‌ఎస్ ప్రభుత్వం గద్దె దింపడం ఖాయమన్నారు. సిఎం కేసీఆర్, ఆయన మంత్రివర్గంలోని మంత్రులకు తోడు ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ దోచుకునే మార్గాన్ని ఎంచుకున్నారని, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమస్యలు గాలికొదిలేశారని, ఉద్యోగాలు,ఉపాధి అంటూ ఉపన్యాసాలు చేస్తున్నారని ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికలవరకు అప్రమత్తంగా ఉండాలని, అధికార పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగడం, అధికారాన్ని వినియోగించి ఇబ్బందులకు గురిచేస్తారని, వాటిని ఎదురించి పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. ప్రజలు చేయి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. తురకయంజాల్ మున్సిపాలిటీ కట్ట మైసమ్మ గుడి గంటలు మోగించి ప్రత్యేక పూజలు చేసి వివిధ కాలనీలో పర్యాన్ని కొనసాగించారు.

**కమ్మగూడలో...** కమ్మగూడ బిఆర్‌ఎస్ నాయకులు తాడిచెట్టు అశోక్‌గౌడ్‌తో ఆయన అనుచరులు 150 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో టీపిసిసి కార్యదర్శి కొత్తకుర్మా శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి, వైస్‌చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితధనరాజ్‌గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు కోసికే ఐలయ్య, సభావట్ దేశనాయక్, మూడవత్ మోహన్‌నాయక్, రాజునాయక్, రాగ్యానాయక్, మంగళనాయక్, మంగ్య నాయక్, సిపిఐ నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించి మరోసారి గెలిపించండి: మంచిరెడ్డి



మైత్రికుటీర్‌లో నిర్వహించిన ప్రచారంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**హయత్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి... కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ లక్ష్మారెడ్డిపాలెంలోని మైత్రికుటీర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందన్నారు. ఫించన్లు, షాదీముభాకర్, కళ్యాణలక్ష్మితో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటూ మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీతో రైతుల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీలేదు... ఒక ఆరు గ్యారెంటీలను ప్రజలకు అమలు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థుల ఎంపిక మొదలు, ప్రచారం ఎన్నికల హామీలన్నీ ఢిల్లీనుంచి రావాల్సిందేనన్నారు. కేసీఆర్ ప్రజలమనిషని... తెలంగాణ వ్యాప్తంగా ప్రజలకు మంచిచేసేది ఆయనేనన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని... కారుగుర్తుకు ఓటువేసి మరోసారి తనను గెలిపిస్తే మున్సిపాలిటీ అభివృద్ధికి మరింతగా కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు బీఆర్‌ఎస్ చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల సత్యనారాయణరెడ్డి(చింటు), వద్దేపల్లి విజేందర్‌రెడ్డి, బాలకృష్ణ, నగేష్, గోవింద్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

# అవినీతి లేని పాలన అందించడం బిజెపితోనే సాధ్యం : సామ రంగారెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న సామ రంగారెడ్డి

**ఎల్‌బినగర్, నవంబరు 13 ప్రభాతవార్త:** బిజెపికి ఒక అవకాశం ఇస్తే అవినీతి లేని పాలన అందిస్తుందని ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం లలితానగర్‌లోని శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయం నుండి ప్రజాఆశీర్వాద్ యాత్ర నిర్వహించి బిజెపిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ బిజెపికి మద్దతి ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. డివిజన్లో ప్రతి కాలనీ అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని ఆయన అన్నారు. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్‌లు, బూత్ స్థాయి అధ్యక్షులు, బిజెపి అనుబంధ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం : కాలనీవాసులు

**వనస్థలిపురం, నవంబర్ 13 ప్రభాతవార్త:** బి.ఎన్.రెడ్డినగర్ డివిజన్ కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ఎల్.బి.నగర్ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ వాసులతో కలిసి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాలనీవాసులు ముక్త కంఠంతో మాట్లాడుతూ నియోజకవర్గాన్నీ అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిదే అని తెలిపారు. ఎన్నో యేళ్లుగా ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కారం చేసి మా జీవితాల్లో వెలుగులు నింపడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, అనిల్‌చౌదరి, మాధవరం నర్సింహారావు, సామ బుచ్చిరెడ్డి, గడ్డం మల్లేష్ గౌడ్, సుమన్‌గౌడ్, శివశంకర్, పోగుల రాంబాబు, కాజా శ్రీనివాస్, ఉద్యమకారులు, మహిళా నాయకురాళ్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**మరో అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి : ఎమ్మెల్యే**

**ఎల్‌బినగర్, ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జివి.సాగర్ రెడ్డి, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, తాళ్ల శ్రీశైలంగౌడ్, ఉదయ గౌడ్, బొగ్గరపు అరుణ్, లింగాల నిఖిల్ గౌడ్ పాల్గొన్నారు.





సమావేశాల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

# సాంప్రదాయాలను కాపాడాలి : అందెల



సదర్ మేళాలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, నవంబర్ 13 ప్రభాతవార్త:** పండుగల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో యాదవసంఘం ఆధ్వర్యంలో జరిగిన దీపావళి సదర్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దున్నపోతులతో ప్రదర్శనగా వచ్చిన యాదవులకు స్వాగతం కలికి సదర్ మేళా శుభాకాంక్షలు తెలిపారు. మేళా సందర్భంగా నిర్వాహకులు అందెలను సాంప్రదాయ కండువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బిజెపిలో యువకుల చేరిక...** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీకి చెందిన పలువురు యువకులు మాజీ ఎంపిటిసి, బిజెపి నేత సిద్దాల దశరథ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో యువకులు ఉదయ్‌కుమార్, సాయివివేక్‌కుమార్, వినీత్‌యాదవ్, మోహిత్‌యాదవ్, ఛత్రినాక సాయినాథ్, రమేష్‌ముదిరాజ్, నరేష్‌రాజు, సాయిప్రశాంత్, సాయికిశోర్, మహేందర్, శ్రీనాథ్ తదితరులు పార్టీలో చేరారు. వీరికి అందెల కాషాయ కండువాలు వేసి ఆహ్వానించారు.

# ఎల్‌బినగర్ నియోజకవర్గంలో

## 57 నామినేషన్ల స్వీకరణ - 5 తిరస్కరణ




సమావేశంలో మాట్లాడుతున్న రామ్‌కుమార్ సథురప్పన్

**ఎల్‌బినగర్, నవంబరు 13 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో భాగంగా 57 నామినేషన్లు స్వీకరించగా 5 నామినేషన్లను తిరస్కరించినట్లు ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకయ్య తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసేందుకు మొత్తం 62 నామినేషన్లు దాఖలు అయ్యాయని, అందులో సరైన ధ్రువీకరణ పత్రాలు తప్పులున్న 5 నామినేషన్లను తిరస్కరించామని, మొత్తం 57 నామినేషన్లు స్వీకరించడం జరిగిందన్నారు. స్వతంత్ర అభ్యర్థులు దేవులపల్లిరాజయ్య, కొండా శ్రీనివాసచారి, పూజ సామల, అన్నా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి వేణు, గణ సురక్ష పార్టీ అభ్యర్థి ధనావత్ రాజ్‌కుమార్‌నాయక్ నామినేషన్లను తిరస్కరించినట్లు పంకజ వివరించారు.

**ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన రామ్‌కుమార్...** తెలంగాణ శాసనసభ ఎన్నికలనేపథ్యంలో ఎన్నికల జనరల్ పరిశీలకుడు రామ్ కుమార్ సథురప్పన్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలోని అసెంబ్లీ నియోజకవర్గం కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీపడేందుకు వేసిన నామినేషన్ల పరిశీలన, ఎన్నికల అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశములో ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.పంకజ, ఈఆర్ఓ రవీందర్‌కుమార్, నామినేషన్లు సమర్పించిన అభ్యర్థులు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌బినగర్ నియోజకవర్గంలో కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్

**ఎల్‌బినగర్, నవంబరు 13 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ ఎన్నికల ప్రచారం కొత్తపేట డివిజన్ మారుతి నగర్ శ్రీప్రసన్నాంజనేయస్వామి వారి దేవాలయం నుంచి సోమవారం ప్రారంభమైంది. కార్యకర్తలు, ప్రజల రెట్టింపు ఉత్సాహంతో జైకాంగ్రెస్ నినాదాలతో ముందుకు ప్రచారం సాగింది. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలో 6 పథకాలను పేదలకు తప్పకుండా అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ప్రచారంలో అడుగడుగునా ప్రజలు మంగళ హారతులు పట్టారు. బోనాలు ఎత్తుకొని, దట్టీలు కడుతూ, ప్రార్థనలు చేస్తూ మధుయాష్కీగౌడుకు మద్దతు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తామ ని ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. రౌడీయిజం, గుండాయి జం, బెదిరింపులు ఇకముందు ఎల్బీనగర్లో సాగనివ్వమని కాంగ్రెస్ సైనికులు ప్రజలకు రక్షణగా ఉంటారన్నారు. కొత్తపేట నాగోల్‌రోడ్డు విస్తరణ పనులు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామలింగేశ్వర కాలనీ, శ్రీనివాసకాలనీలో మాస్టర్‌ప్లాన్‌లో ఇక్కడ స్థలాలు ఓపెన్ జోన్ సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మూసి ప్రాంతం కబ్జాలకు గురవుతోందని మూసినుంచి వచ్చే దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, అనంతుల సురేందర్‌రెడ్డి, లింగాల కిషోర్‌గౌడ్, వజీర్ ప్రకాష్ గౌడ్, శైలజారెడ్డి, షరీఫ్, భాషాగౌడ్, దుద్దు సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు పాల్గొన్నారు.

# రాజశేఖర్‌రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలి : మర్రి మమతారెడ్డి



ప్రచారంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతారెడ్డి..

**నేరేడ్‌మెట్, నవంబర్ 13 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి మర్రి మమతారెడ్డి మౌలాలి డివిజన్ ప్రజలను కోరారు. సోమవారం మౌలాలి డివిజన్‌లో ఇంటింటికి వెళుతూ విస్తృతంగా ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్కాజిగిరిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు రాజశేఖర్‌రెడ్డి కృషి చేస్తాడని తెలిపారు. మల్కాజిగిరి అభివృద్ధి రాజశేఖర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలకు బి.ఆర్.ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ

## 34 నామినేషన్ల స్వీకరణ - 3 తిరస్కరణ

**ఉప్పల్, నవంబరు 13 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ సోమవారం చేపట్టారు. ఎన్నికల అధికారి అభిషేక్‌అగస్త్య, అసిస్టెంట్ ఎన్నికల అధికారి వెంకట నరసింహారెడ్డి, డిసి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సోమవారం నామినేషన్లు పరిశీలించారు. మొత్తం 64మంది నామినేషన్లు వేయగా, వీరిలో కొందరు రెండు, 3 నామినేషన్లు వేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ నుంచి నామినేషన్ వేసిన ఎం.మల్లేశం, నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థి దారం సురేష్, జై మహాభారత్ పార్టీ అభ్యర్థి ఎ.దీప్తి నామినేషన్లు తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ల ఉపసంహారణ తర్వాత తుది జాబితా వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



యేమర్ పారిజాతతో పార్టీ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 13 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యాలయం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో కార్యాలయాన్ని ప్రారంభింపజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేశారు. కార్యక్రమంలో చిగిరింత నర్సింహారెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, అమృతానాయుడు తదితరులు పాల్గొన్నారు.